కథ

# తాదాత్మ్యం

ప్రతి చిన్న విషయానికీ ఒకటే గింజుకునే ఆడవాళ్ళని చూస్తే నాకు ఓ ప్రక్కన నవ్వూ... మరో ప్రక్క జాలీ. అసలు డిటాచ్డ్‌గా వుండడం వాళ్ళ రక్తంలో వుండదేమో! ప్రతి విషయంలోను విపరీతమైన అటాచ్‌మెంట్ పెంచుకోవడం, ఏవేవో ఎక్స్‌పెక్ట్ చేయడం, వాళ్ళు ఎక్స్‌పెక్ట్ చేసిన విధంగా జరగకపోతే... యిహ ఓ దిగులు పడిపోవడం... కడవలు కడవలు కన్నీళ్ళు కార్చేయడం.

మగవాళ్లతో సమానత్వం... సమానత్వం అని అఘోరిస్తారు కానీ, ఈ బలహీనతలన్నీ పెట్టుకుని వీళ్లు ఏనాటికి సాధిస్తారు సమానత్వం!

మగవాళ్ళ లాగా ఏ విషయం ఎంతవరకూ అవసరమో అంతవరకే పట్టించుకునే సామర్థ్యం వుంటేనే ఈనాటి ప్రాక్టికల్ ప్రపంచంలో నెగ్గుకు రాగలుగుతారు.

నేను, విద్య యిద్దరం ఇంజనీర్సమే. ఇద్దరం సాఫ్ట్‌వేర్ రంగంలోనే వున్నాం.

కానీ ఏదన్నా ప్రాజెక్ట్ వస్తే, వర్క్ చేసే విధానంలో మా యిద్దరికీ హస్తిమశకాంతరం వుంది. వర్క్ లోడ్ ఎక్కువ లేనప్పుడు యిద్దరం సాయంత్రం ఆరున్నర, ఏడు అయ్యేసరికి యింటికి వచ్చేస్తాం. ప్రాజెక్ట్ కంప్లీట్ అవబోతున్నపుడే చిక్కు. రాత్రి తొమ్మిది, తొమ్మిదిన్నర, పదింటి దాకా కూడా వుండాల్సొస్తుంది. పొద్దున ఏ ఏడింటికో బయల్దేరి వెళ్ళిపోవాల్సి వస్తుంది.

రోజుకి పన్నెండు గంటలూ, పదిహేను గంటలూ పనిచేయాల్సి వచ్చినా నేను చిరాకు పడను.

ఆఫీసు నుంచి పదింటికి యింటికి వచ్చినా సరే... హాయిగా స్నానం చేసి న్యూస్‌పేపర్ చదువుతూనో, టీవీ చూస్తూనో రిలాక్స్ అవుతాను. మర్నాడు ఆఫీసులో చేయాల్సిన పనులేవీ నా మనసులో వుండవు అపుడు. అవి ఎంత ముఖ్యమైనవయినా సరే. ఉద్యోగం పోయేంత ప్రమాదకరమయినవైనా సరే!

కానీ విద్య అలా కాదు.

ఇంటికి వచ్చిన గంట తర్వాత కూడా వంటగదిలో... ఓ ప్రక్కన వంకాయలు తరుగుతూ... ''రేపు కోడ్ పంపించేయాలి. ఒక బగ్ సాల్వ్ కాలేదు... ఎలాగో ఏమిటో!'' అంటుంది.

కొబ్బరి పచ్చడి మిక్సీలో వేస్తే కమ్మటి వాసన వస్తుంటే ఆఘ్రాణించకుండా.. ''డాక్యుమెంటేషన్... టెస్టింగ్ మొత్తం ఈ వీక్‌లో అయిపోవాలి. ఇంతవరకూ కోడే కంప్లీట్ అవలేదు. షెడ్యూల్ ప్రకారం అవుతుందో లేదో!'' అంటుంది.

ఆమె హైరానా చూస్తే నాకు నవ్వొస్తుంది.

''కొబ్బరి పచ్చడి చేస్తూ కోడ్ గురించీ... కోడ్ రాస్తూ కొబ్బరి పచ్చడి గురించీ ఆలోచిస్తే... బగ్స్ రాకపోతే ఏం వస్తాయ్! చేస్తున్న పనిమీద కాన్సంట్రేషన్ ఉండాలి'' అని ఎన్నోసార్లు చెప్తాను నేను.

ఏం లాభం! ఎన్నిసార్లు చెప్పినా ఆ ధోరణి మారదు. విద్య ఒక్కతే కాదు, ఆడవాళ్ళందరూ యిలాగే వుంటారనుకుంటా!

పెళ్ళయిన కొత్తల్లో నా ఫ్రెండ్ రమేష్ ఒకటే గోల పెట్టేవాడు వాళ్ళ ఆవిడ గురించి.

కూర, పప్పు... అన్నీ పర్ఫెక్ట్‌గా చేసి కరెక్ట్ టైమ్‌కి ఆఫీసుకి వెళ్ళగలుగుతానో లేదో అని ఒకటే టెన్షన్ పడిపోయేదిట ఆ అమ్మాయి.

రాత్రి పదకొండు దాకా అన్నీ సర్దుకుని, మర్నాటికి కావలసిన కూరలు కూడా తరిగి పెట్టేసుకుని, ప్రొద్దున పూట చేయాల్సిన పనుల్లో వీలైనన్ని పనులు రాత్రిపూటే చేసుకుని... ఏ పన్నెండింటికో ప్రక్క దగ్గరికి చేరేదిట! అందుకే... ''ఏమయ్యా! కొత్త పెళ్లికొడుకా!'' అని ఎవరయినా సరదాగా పిలిస్తే... తనని వెక్కిరిస్తున్నట్లుగా ఫీలయ్యి మొహం మాడ్చుకునేవాడు రమేష్.

మా ఆఫీసులో శశికళ అని ఒక అమ్మాయి వుంది. ఎంత పని యిచ్చినా చాలదు ఆ అమ్మాయికి. వారం రోజుల కోసం వేసిన షెడ్యూల్‌ని మంగళవారానికే పూర్తిచేసి, బుధవారం మరోసారి వెరిఫై చేసుకుని... గురువారం ''నాకేం పనిలేదు, ఎలా!'' అని దిగులు పడిపోతుంది.

ఏ ప్రాజెక్ట్ లీడర్ గురువారం సాయంత్రం దాకా చూసి, అప్పుడు యింకో పని అసైన్ చేస్తారు ఆమెకి. అది శుక్రవారం లోపల అవదు. చచ్చినట్లు శనివారం కూడా వచ్చి పూర్తి చేస్తుంది.

మిగతా వాళ్ళందరూ ఎవరి వర్క్‌ని వాళ్ళు సోమవారం నుంచి శుక్రవారం దాకా ప్లాన్డ్‌గా చేసుకుని... శని, ఆది వారాలు సెలవు తీసుకుంటారు.

ఏమయినా అనుకోని అవాంతరం వస్తే తప్ప... మగవాళ్ళెవరూ శనివారం ఆఫీసుకి రారు.

కానీ ఆ పిల్ల మాత్రం... ఇప్పటివరకూ ఒక్క శనివారం కూడా సెలవు తీసుకున్న పాపాన పోలేదు.

ఆఫీసులో ఆ అమ్మాయిని చూస్తున్నంత సేపూ నాకూ విద్యే గుర్తొస్తుంది. విద్య కూడా యిలాగే ఉరుకులు, పరుగులు పెడ్తూ... ఇచ్చిన పని పూర్తయ్యే వరకూ నిద్రపోకుండా హైరానా పడిపోతుందేమో అనిపిస్తుంది.

మా ఆఫీసులో మేము శశికళని చూసి నవ్వుకున్నట్లే... విద్య వాళ్ళ ఆఫీసులో కూడా మగవాళ్ళందరూ విద్యని చూసి నవ్వుకుంటారేమో అనిపిస్తుంది.

అందుకే విద్యకి ఎప్పుడూ చెప్తూంటాను ఆ ధోరణి మార్చుకోమని. శశికళని చూసి అందరం ఎలా జోక్స్ వేసుకుంటామో, ఆ అమ్మాయి ప్రవర్తనని ఎంత హాస్యాస్పదంగా తీసుకుంటామో సమయం వచ్చినప్పుడల్లా ఎక్స్‌ప్లెయిన్ చేస్తూంటాను.

ఈరోజయితే మరీ ఘోరం. ఇప్పుడు నడుస్తూన్న ప్రాజెక్ట్‌లో శశికళకి ఏదో మాడ్యూల్ ఇచ్చారు. అది షెడ్యూల్ ప్రకారం యింకో రెండు వారాల తర్వాత పూర్తవ్వాలి. కానీ పోయిన వారమే పూర్తిచేసి పడేసింది. ఒక రెండు రోజులు పని లేకుండా కూర్చుంది. ఇవాళ ప్రొద్దున మా ప్రాజెక్ట్ లీడర్ పిల్చి, ''మీకేం వర్క్ లేకపోతే చంద్రశేఖర్‌కి కాస్త హెల్ప్ చేయండి. హి ఈజ్ ఫేసింగ్ సమ్ ప్రాబ్లమ్'' అన్నాడు.

ఆ చంద్రశేఖర్ తన మాడ్యూల్‌లో ఏదో ప్రాబ్లమ్ పెట్టుకుని రెండు వారాలుగా కుస్తీ పడుతున్నాడు. లాస్ట్ వీక్ పూర్తవ్వాల్సిన ఆ వర్క్‌ని అలా పెండింగ్ పెట్టే... మధ్యలో ఒక రెండు రోజులు సెలవు తీసుకుని, ఏదో టూర్ కూడా వెళ్ళొచ్చాడు.

ఈ పిల్ల వెళ్ళి అతన్ని ప్రాబ్లమ్ ఏమిటని అడగగానే మొత్తం పేపర్లన్నీ ఆ అమ్మాయి మీద పడేసి, ఒకసారి లేచి ఒళ్ళు విరుచుకుని, సెక్షన్‌లో అటూ యిటూ పచార్లు చేసి, ఆ తర్వాత టీ త్రాగడానికి క్యాంటీన్‌కి వెళ్ళిపోయాడు. అతనటు వెళ్ళగానే మా ప్రాజెక్ట్ మేనేజర్ వచ్చి శశికళని పలకరించాడు. ''ఏం చేస్తున్నారు?'' అన్నాడు చిరునవ్వుతో చూస్తూ.

ఆ అమ్మాయి చెప్పింది ఫలానా మాడ్యూల్స్ చూస్తున్నాను అని.

ఆయన భృకుటి ముడిపడింది. ''అది


''యింకా అవలేదా! లాస్ట్ వీకే ఫైనల్ డేట్ వుండింది కదా!'' అన్నాడు.

''ఎస్ సర్!'' అంది శశికళ వినయంగా.

''ఏంటి ప్రాబ్లమ్!'' అన్నాడాయన కొంచెం విసుగ్గా.

''తెలీదు సర్! ఇప్పుడే చూస్తున్నాను'' అంది శశికళ చాలా ఫ్రాంక్‌గా.

ఎప్పుడూ ఎంతో సౌమ్యంగా వుండే మా పి.ఎమ్. ఈరోజెందుకో ఒక్కసారిగా చిరాకు పడ్డాడు. ''ఏంటండీ యిది లాస్ట్‌వీక్ అయిపోవలసిన వర్క్ యింతవరకూ అవలేదు. కనీసం ప్రాబ్లమ్ ఏవింటో



కూడా ఐడెంటిఫై చేయలేదు. యింకా చూడలేదు అంటే అర్థం ఏమిటి? ప్రాబ్లమ్ ఏమిటో చూడటానికి కూడా మీకు యింత టైమ్ కావాలా!'' అన్నాడు చాలా విసుగ్గా... కసిరినట్లుగా.

దాదాపు సెక్షన్‌లో అందరికీ వినబడ్డాయి ఆ మాటలు.

ఆయన వడివడిగా వెళ్ళిపోగానే అందరం అప్రయత్నంగా శశికళ వైపు చూశాం.

ఆ పిల్ల మొహం కత్తివేటుకి నెత్తురు చుక్కలేదు. అందరం తనవైపు చూడగానే కళ్ళల్లోనుంచి బొటబొటా నీళ్ళు కారాయి.

చంద్రశేఖర్ సీటు దగ్గరున్న పేపర్లన్నీ తీసుకుని, పరిగెత్తుతున్నట్లుగా తన సీట్ దగ్గరికి వెళ్ళిపోయి కూర్చుంది.

టీ త్రాగి వచ్చిన చంద్రశేఖర్ దుఃఖంతో ఎర్రబడ్డ ఆ అమ్మాయి మొహం చూసి, దగ్గరికి వెళ్ళే సాహసం చేయలేదు. కంప్యూటర్‌లో ఏదో కార్ గేమ్ ఆడుకుంటూ కూర్చున్నాడు.

సాయంత్రం నాలుగింటి దాకా కుర్చీలో నుంచి కదలలేదు శశికళ. మధ్యాహ్నం లంచ్‌కి కూడా వెళ్ళలేదు. కళ్ళు తుడుచుకుంటూ, ముక్కు తుడుచుకుంటూ మొత్తానికి ఆ ప్రాబ్లమ్ సాల్వ్ చేసింది. నాలుగున్నర అయేసరికి టెస్టింగ్ కూడా చేసేసి ప్రాజెక్ట్ లీడర్‌కి చూపించింది.

ఆయన పి.ఎమ్.కి చెప్పినట్లున్నాడు. సాయంగా ముప్పై ఐదుకి పి.ఎమ్. పిలిచాడు శశికళని. ఎర్రటి కందగడ్డలాంటి మొహం వేసుకుని ఆయన గదిలోకెళ్ళింది.

ఆమెని చూస్తూనే ''అయామ్ సారీ అమ్మా!'' అన్నాడట ఆయన.

అప్పుడు అక్కడే వున్న రవీంద్ర చెప్పాడు.

''ఐ అప్రిషియేట్ యువర్ అప్రోచ్ టువర్డ్స్ వర్క్'' అని కూడా అన్నాడట. అప్పుడు వెలుగున్న మొహంతో బయటికి వచ్చి అన్నం తింది. ఈ ఫార్సంతా చూసి నవ్వుకోని వాళ్ళు లేరు ఆఫీసులో.

అందుకే నాకు ఆడవాళ్ళని చూస్తే ఓ ప్రక్క జాలీ... మరో ప్రక్కన నవ్వూ... ప్రతి చిన్న విషయానికీ ఒకటే గింజుకుంటారు.

రాత్రి భోజనాలప్పుడు విద్యతో ఈ ప్రహసన

# టి. శ్రీవల్లీ రాధిక

మంతా చెప్పి, ''చూశావా! ఎంత అసహనం వుందో! ఒక చిన్న మాటకి రోజంతా అన్నం మానేసి, అందరి దృష్టిలో పడి, ఆయన సారీ చెప్పించుకుని... ఏమిటిదంతా?'' అన్నా నిరసనగా.

చేయి కడుక్కోవడానికి వాష్ బేసిన్ వైపు నడుస్తూ ''నిజమే'' అంది విద్య.

నేను ఆశ్చర్యపోయాను.

నేనిదంతా చెప్పగానే- ఆ అమ్మాయిని ... సుకు వచ్చి ''అవును మరి! విషయం సరిగా

సుకోకుండా మీ ప్రాజెక్ట్ మేనే ర్ అలా చిరాకు పడటమేమి ? అందరి ముందూ అలా అ నే ఎవరికి మాత్రం ఏడుపురా ! ఎవరి వర్క్ ఏదో తెలీద నే అసలు ముందు మీ పి.ఎ . సరిగా పని చేయడం లేద మాట'' అంటూ ఆయ దుయ్యబడుతుందనుకుం , విద్య కామ్‌గా ''నిజమే'' అన ం ఆశ్చర్యాన్ని కలిగించింది.

నేను ఆశ్చర్యంలో ను తేరుకోక ముందే విద్య చే కడుక్కుని, మళ్ళీ డైని గ్ టేబుల్ దగ్గరికి వస్తూ ''ఆ స్థితుల్లో మీరుంటే ఏం చేసే రో!'' అంది.

మజ్జిగన్నంలో మామిడిక ు జుర్రుకుంటూ నేను తలెత్తి చూశాను.

''ఆ అమ్మాయి ఏడ్చి గో చేసి సారీ చెప్పించుకుంది. అదే మీరయ్యితే... ఏ లే, వాడి మొహం వాడికి తోచిందేదో అన్నాడు. నివల్ల మనకొచ్చిన నష్టం ఏముంది? అని దు పేసుకునేవారేమో కదూ!'' అంది మళ్ళీ విద్య.

''ఆ!'' అన్నాను నేను 'ంకా నయం' అన్న ధోరణిలో.

''అలా ఎందుకు వదిలేస్తా ు! ఆ అమ్మాయి ఏడ్చుకుంటూ పని పూర్తి చే , ఆ తర్వాత సారీ చెప్పించుకుంది. అదే నేనయి ే, ముందు వాడి చేత సారీ చెప్పించుకుని, ఆ త ర్వాతే పని మొదలు పెట్టేవాడిని'' అన్నాడు గొం తులో గర్వమూ, అహంకారమూ ఒలికిస్తూ.

''ఓహో!'' అంది విద్య న పెద్ద పెద్ద కళ్ళు అల్లల్లాడిస్తూ.

''ఆయనటు వెళ్ళగానే, మీ రు పేపర్లన్నీ విసిరి కొట్టి, సీట్లో నిర్లక్ష్యంగా కూ ంటే- కాసేపటికి ఆయన మిమ్మల్ని లోపలికి పిల్చి, 'ఐయామ్ సారీ!' అనే వాడన్నమాట. అ ుడు మీరు బయటికి వచ్చి పని మొదలు పె ట్టేవారన్న మాట'' అంది నావైపు ఆరాధనగా చూ స్తూ.

అప్పటికి గానీ నేను పప్పు కాలేశానని నాకు అర్థం కాలేదు. ఆమె వ్యంగ్యా ని ఎలా ఎదుర్కోవాలో అర్థం కాక నేను తలవ ుకుని, మామిడి కాయ పని పడుతుంటే...

ఆ ఆలోచన నుంచి నేను ే రుకోకముందే-

''అయినా అసలు మీ పి. మ్.కి బుద్ధిలేదు'' అంది విద్య.

''ఆ అమ్మాయి పని వ లేసి పారిపోలేదు కదా! స్ట్రయిక్ చేయలేదు క ా! పని చేస్తూనే వుందయ్యె. ఏడ్చినంత మాత్ర ర పిల్చి సారీ చెప్ప

## జొల్లీ జవాబులు

**జొల్లీ సయ్యద్‌ని ఓ ఐదు కొశ్చన్స్‌కి సరదాగా సమాధానం చెప్పండీ అంటే... అడగండీ అన్నారు.**

**మీరు ప్రేమించేది?**

**★ జీవితాన్ని.**

**మీరు భయపడేది?**

**★ చావుకి**

**మీలో సెక్సప్పీల్?**

**★ నా కళ్లు**

**మీకు నచ్చిన హీరో?**

**★ భగవంతుడు**

**మీ బెడ్‌రూమ్ ఎప్పుడు నచ్చుతుంది?**

**★ లైట్స్ ఆఫ్ చేశాక!** -రాధ



డమెందుకు? మతిలేనితనం కాకపోతే!'' అంది ఎగతాళిగా.

ఇంకా పూర్తిగా ఈ లోకంలోకి రాని నేను, విద్య మాటలని సరిగా బుర్రలోకి ఎక్కించుకోలేదు.

మా పి.ఎమ్.ని విమర్శిస్తోందన్న విషయం ఒక్కటే అర్థమయింది నాకు. ''అందులో మతిలేనితనమేముంది! ఆ అమ్మాయి సిన్సియారిటీ ఆయనకు తెలుసుకదా! అంత సిన్సియర్ వర్కర్‌ని బాధపెట్టినందుకు నొచ్చుకుని, సారీ చెప్తుంటాడు'' అన్నాను ఆయన్ని సమర్థిస్తూ.

'ఓహో!'' అంది విద్య.

'ఆయన సారీ చెప్పింది ఆమె ఏడ్చిందనా! సిన్సియర్ వర్కర్‌ని అనవసరంగా బాధపెట్టానన్న పశ్చాత్తాపంతోనా!'' సాలోచనగా అడిగింది.

అప్పటికి కూడా బుద్ధి తెచ్చుకోకుండా ''రెండోదేలే!'' అన్నాను నేను చేయి కడుక్కోవడానికి లేస్తూ.

నన్ను అలా అయోమయంలోనే పెట్టి మరో ప్రశ్న వేసింది విద్య. ''ఐ అప్రిషియేట్ యూ... అని కూడా అన్నాడేమో! అదెందుకు, అంత క్విక్‌గా ప్రాబ్లమ్ సాల్వ్ చేసిందనా! ఏడ్చి గోల చేసిందనా''

విద్య ప్రశ్న పూర్తికాక ముందే నేను సిన్సియర్‌గా సమాధానం చెప్పేశాను- ''ప్రాబ్లమ్ పూర్తి చేసిందనేలే!'' ఆ మాట నా నోట్లో నుంచి బయటికి వచ్చాక అప్పుడు వెలిగింది నా బుర్ర. ఆసరికి విద్య కళ్ళనిండా, మొహం నిండా, వేయి వెలుగుల నవ్వు!

టేబిల్ మీద గిన్నెలు తీసుకుని వంట గదిలోకి వెళ్తూ... ఎడమ చేయి నా క్రాఫ్‌లో దూర్చి వేళ్ళు కదిలిస్తూ- ''ఊరికే అర్థం లేని స్టేట్‌మెంట్లు ఇస్తారు కానీ, మళ్ళీ అన్నీ తెలుసు మా బ్బాయికి'' అంది.

నేను తల విదిలించుకున్నాను, ''చక్లే, నా క్రాఫ్ పాడు చేయకు!'' అన్నాను విసుగ్గా.

విద్య ఫక్కున నవ్వి, భుజాలు కుదించి వంటింటి లోకి వెళ్ళింది.

ఆమె వక్కపొడి తెచ్చి, నా చేతిలో పెట్టి, తనో పలుకు నోట్లో వేసుకుంటుంటే-''ఊరికే వితండవాదం చేసి విషయాన్ని ప్రక్కదారి పట్టించడం కాదు. ఏం చెప్తున్నానో, ఎందుకు చెప్తున్నానో అర్థం చేసుకోవాలి'' అన్నాను కొంచెం కినుకగా.

''నువ్వే చెప్పు. మనుషులు గంభీరంగా వుండటం బాగుంటుందా, ఊరికే గోల పెట్టడం బాగుంటుందా!'' నేను దెబ్బతిన్న స్వరంతో అడిగితే...

''గంభీరంగా వుంటేనే బాగుంటుంది'' అంది విద్య బుద్ధిగా.

నా మొహంలో నవ్వు మెరవబోయేలోపు ''కాకపోతే మగవాళ్ళందరూ గంభీరంగా వుంటారనీ, ఆడవాళ్ళందరూ గోల చేస్తారనీ, మీరు ఊహించుకోవడమే బాలేదు'' అంది.

''నేను ఊహించుకోవడమేమిటి?'' అన్నాను చిరాగ్గా.

''జగమెరిగిన సత్యం అది! అందుకే పురుషుడిని సముద్రుడితో పోల్చారు తెలుసా?''

నేను కాన్ఫిడెంట్‌గా చెప్తుంటే, ఆశ్చర్యంగా మొహం పెట్టి-

''సముద్రం గంభీరంగా వుంటుందా?'' అంది విద్య.

''అలలతో అతలాకుతలం అయిపోతూ, గోల గోలగా వుంటుంది కదా! నిమిషం ఆగకుండా హోరు పెడుతూ వుంటుంది కదా!''

ఈ కొత్త ఆర్గ్యుమెంట్‌కి నేను బిత్తరపోయాను.

నేను తేరుకోకముందే ''పురుషుడిని సముద్రంతో పోల్చేది గంభీరత కోసం కాదనుకుంటా!'' అని అనుమానం వెలిబుచ్చి అక్కడి నుంచి వెళ్ళిపోయింది విద్య.

నాకూ అదే అనుమానం వచ్చింది. ఆలోచిస్తూ వచ్చి మంచం మీద వాలాను. కాసేపటికి విద్య కూడా వచ్చి పడుకుంది. పడుకున్న మరుక్షణమే తనకి నిద్రపట్టింది. నాకు మాత్రం చాలాసేపు నిద్రపట్టలేదు. పట్టిన తర్వాత కూడా...

కలలో సముద్రమూ, గంభీరతా మెదిలాయి. తెల్లవారుతూండగా ఏదో గజిబిజి క ... ఆ కలలో... ఎవరో చెవిలో చెప్పినట్లుగా సముద్ర గంభీరుడు'' అన్నమాట వినబడిం

అవును! ఎక్కడో విన్నా నేనీ మాట. 'సముద్ర గంభీరుడు' అనే ( యోగం వుంది. మగవాళ్ళని సముద్రంతో పో ల్చేది గంభీరత కోసమే. ఆ విషయం అర్థం కా నే, నేను హుషారుగా మంచం దిగి బాత్‌రూ లో దూరాను. నేను స్నానం చేసి బయటికి వ సరికి విద్య ఆఫీసుకి రెడీ అయిపోయింది. తను టిఫిన్ చేసేసి, నా కోసం దోశెలు డైనింగ్ టేబు మీద పెట్టి ''నే వెళ్తున్నా'' అంది.

ఆమె వాకిట్లోకి వెళ్ళబోతు ంటే... ''ఒక్క నిమిషం'' అన్నాను.

''ఏంటి? త్వరగా చెప్పండి టైమయ్యింది'' చెప్పుల్లో కాళ్ళు దూర్చి అసహన గా అడిగింది.

''మగవాళ్ళని సముద్రంతో పోల్చేది గంభీరత కోసమే. సముద్ర గంభీర డు అంటారు తెలుసా!'' అన్నాను.

విద్య నోరు తెరవబోయే పూ... ''కావాలంటే ఎవర్నయినా అడుగు రాం'' అన్నాను ఛాలెంజ్ చేస్తున్నట్లు.

విద్య పెదవుల మీద సన్నని వ్వు మెరిసింది.

''ఎవర్నీ అడగక్కర్లేదులెండి... మీరు చెప్పింది కరక్టే. ఊరికే తమాషాకి అలా అన్నాను రాత్రి' అంటూ వాకిట్లోకి నడిచింది.

నిమిషం తర్వాత తన టూ వీలర్ స్టార్ట్ చేస్తూ, ''రాత్రి నుంచీ అదే ఆలోచిస్తూ కూర్చున్నారన్న మాట'' అంది.

నేను ఉలిక్కిపడ్డాను. ''రాత్రి నుంచీ అదే విషయం పట్టుకుని గింజుకుంటున్నారన్న మాట'' అన్నట్లుగా వినిపించింది నాకా వాక్యం.

ఒక గుటక వేసి ఆ వాక్యాన్ని మింగి వెనక్కి వచ్చాను.

ఐదు నిమిషాల తర్వాత నేను కూడా రెడీ అయి ఆఫీస్‌కి బయల్దేరాను. ఆఫీసుకి వెళ్ళిన అరగంటకు ఫోన్ వచ్చింది.

విద్య!

''ఒక గుడ్ న్యూస్'' అంది ఫోన్ తీయగానే. ''నాకు ప్రమోషన్ వచ్చింది ప్రాజెక్ట్ మేనేజర్‌గా''

ఆ మాట వింటూనే మెదడుతో సంబంధంలేకుండా నా పెదవులు ''కంగ్రాట్యులేషన్స్'' అన్నాయి.

విద్య నవ్వింది. ''అదేంటీ! కంగ్రాట్యులేషన్స్ అని ఊరుకున్నారు! పార్టీ అడగరే!'' దబాయించినట్లుగా అని ఫోన్ పెట్టేసింది.

ఒక్క క్షణం ఏమీ అర్థం కాని అయోమయం ఆవరించింది నన్ను.

ఆ తర్వాత... మెల్లగా తలెత్తి చూస్తే- కళకళలాడుతూ తిరుగుతున్న శశికళ కనిపించింది. నిన్న మొత్తం వర్క్ పూర్తి చేసేసింది కదా! ఇవాళ మళ్ళీ పనిలేదు ఆ అమ్మాయికి.

లేత నీలం రంగు కాటన్ చీర... తలంటి పోసుకున్న తలలో మల్లెపూలు... ఆత్మవిశ్వాసం నిండిన నడకా... విజయ గర్వంతో కూడిన నవ్వూ...

ఆమె ఆనందంగా అటూ యిటూ నడుస్తుంటే, అందరూ ఆమె వైపు అబ్బురంగా చూస్తున్నారనిపించింది.

నా కళ్ళ ముందు విద్య మెదిలింది.

అక్కడ...

విద్య కూడా యిలాగే తిరుగుతూ వుండి వుంటుందా!

ఆమె విజయాన్ని కూడా అందరూ యిలాగే అబ్బురంగా చూస్తూ వుండి వుంటారా!

ఒక్క క్షణం మనసు ఏదో యిబ్బందితో, తెలీని ఈర్ష్యతో మూలిగింది.

ఆ మరుక్షణం... అనిర్వచనీయమైన ఆనందంతో నిండిపోయింది. సిగ్గుతో కూడిన గర్వం గుండె నిండా పర్చుకుంది.

✪